క్లుప్తంగా

కరక్కాయలగూడెం వాసికి జేఎల్ ఉద్యోగం


సత్యశ్రీ

హుజూర్‌నగర్‌రూరల్ : టీజీపీఎస్సీ మంగళవారం విడుదల చేసిన తెలంగాణ జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో హుజూర్‌నగర్ మండలంలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన అంకతి సత్యశ్రీ జేఎల్‌గా (సివిక్స్ సబ్జెక్టు) ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా ఆమెను ఎన్‌డీసీఎంసీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ దొంగరి అరుణసత్యనారాయణతో పాటు పలువురు గ్రామపెద్దలు బుధవారం అభినందించారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషిచేయాలి


గ్రంథాలయ కమిటీ చైర్మన్ రామారావును సన్మానిస్తున్న పీఏసీఎస్ చైర్మన్, సిబ్బంది

కోదాడరూరల్ : జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన వంగవీటి రామారావును కోదాడ మండలంలోని కొమరబండలో కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుడిగం నరేష్, డైరెక్టర్లు కమతం వెంకటయ్య, పార్వతి, గుజ్జ బాబు, శిరంశెట్టి వెంకటేశ్వర్లు, గోబ్రా, సీఈఓ మంద వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ బహూకరణ


ప్రింటర్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే పాఠశాలలో 2004– 05 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు బుధవారం కలర్ ప్రింటర్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి, నారపరెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఎం పట్టణ కార్యదర్శిగా నగేష్



నేరేడుచర్ల : సీపీఎం పట్టణ కార్యదర్శిగా నేరేడుచర్ల పట్టణానికి చెందిన కొదమగండ్ల నగేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం దిర్శించర్లలో జరిగిన పార్టీ పట్టణ మహాసభలో తనను ఎన్నుకున్నట్లు బుధవారం ఆయన స్థానిక విలేకరులకు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

డీజే వాహనం సీజ్

హుజూర్‌నగర్‌రూరల్: ఎలాంటి అనుమతులు లేకుండా డీజే బాక్స్‌లతో వాహనాన్ని రోడ్డుపై ఉంచి ప్రజలకు అసౌకర్యం కలిగించడంతో వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి సీజ్ చేసినట్లు ఎస్‌ఐ ముత్తయ్య బుధవారం తెలిపారు. హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరిలో బుధవారం సినీ హీరో ప్రభాస్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్న నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి మహాక్షేత్రంలో బుధవారం శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్య, శాశ్వత కల్యాణాన్ని వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు జరిపారు. అనంతరం స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి ఎదుర్కోలు మహోత్సవం చేపట్టారు. కల్యాణతంతు నిర్వహించి నీరాజన మంత్ర పుష్పాలతో మహానివేదన గావించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

రాకపోకలకు ‘మార్గం’ సుగమం

చిలుకూరు : మండలంలోని నారాయణపురం గ్రామానికి రాకపోకలు మొదలయ్యాయి. గత నెలలో కురిసిన భారీ వర్షానికి నారాయణపురం చెరువు కట్ట తెగి నారాయణపురం నుంచి సీత్లాతండా దారిలో నాలుగు చోట్ల రోడ్డు తెగింది. దీంతో కోదాడ రూరల్ మండలం బీక్యాతండా నుంచి నారాయణపురం మీదుగా సీత్లతండా, జానకీనగర్ వరకు దాదాపు రెండు నెలలుగా రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిలు తెగిన రోడ్డును పరిశీలించి రోడ్డు నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. దీంతో 15 రోజులుగా పనులు ముమ్మరంగా చేపట్టి తాత్కాలికంగా మట్టి రోడ్డు వేశారు. రోడ్డు బీటీ రెన్యూవల్‌కు కూడా నిధులు మంజూరు అయినట్లు తెలిసింది.


నారాయణపురం శివారులో నిర్మించిన మట్టి రోడ్డు


నారాయణపురం చెరువు కట్ట కింద..


సీత్లాతండా సమీపంలో..

టాలెంట్ టెస్ట్‌లతో ప్రతిభను వెలికితీయొచ్చు


హుజూర్‌నగర్ : చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు

హుజూర్‌నగర్ : టాలెంట్ టెస్ట్‌లతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయొచ్చని ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని ఆర్డీఓ కార్యాలయంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జన విజ్ఞాన వేదిక.. విద్యార్థులకు సైన్స్ పట్ల మక్కువను పెంచేవిధంగా పనిచేస్తోందని అన్నారు. డీటీ శ్రీనివాసరావు, ఎంఈఓ సైదానాయక్, కాంప్లెక్స్ హెచ్‌ఎం బి.శ్రీనివాసరెడ్డి, హెచ్‌ఎం జయవాని దేవి, జయప్రద, కె.సైదులు. ఆంజనేయులు, మగ్బుల్ పాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్టు పోస్టర్ ఆవిష్కరణ

మేళ్లచెరువు : మండలంలోని కందిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం చెకుముకి టాలెంట్ టెస్టు పోస్టర్‌ను ఎంఈఓ వెంకటరెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు షేక్ జాఫర్‌లు స్థానిక ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవంబర్ 7వ తేదీన పాఠశాల స్థాయిలో, 21 తేదీన మండల స్థాయి, 28న జిల్లా స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారపరెడ్డి, రోషిరెడ్డి, ఉపేందర్, మోహన్‌రెడ్డి, అడవిరాముడు, కృష్ణకుమారి, బాలరాజు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

3న కోదాడలో సదర్ సమ్మేళనం

కోదాడ : కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నవంబర్ 3వ తేదీన నిర్వహించబోయే సదర్ సమ్మేళనంలో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల యాదవ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు ఈదుల కృష్ణయ్యయాదవ్ కోరారు. ఈమేరకు బుధవారం కోదాడలోని లింగమంతులస్వామి దేవాలయంలో సదర్ సమ్మేళన పోస్టర్‌ను యాదవ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సదర్ ఉత్సవ కమిటీ చైర్మన్ ఎస్‌ఎం శ్రీకాంత్‌యాదవ్, కమిటీ అధ్యక్షుడు బొల్లం సిద్దుయాదవ్, వీరబాబు, లింగంయాదవ్, సాయి యాదవ్, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, గుండెల సూర్యనారాయణ, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, చిమట శ్రీనివాస్‌యాదవ్, మోదాల ఉపేందర్, మల్లేష్‌యాదవ్, మురళీకృష్ణ, వీరబాబు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న యాదవ సంఘం నాయకులు

కోదాడ సబ్ కోర్టు జడ్జిగా సురేష్


నూతన జడ్జికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

కోదాడ రూరల్ : కోదాడ సబ్‌కోర్టు నూతన జడ్జిగా కె.సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట కోర్టులో జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై కోదాడ సబ్ కోర్టుకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌ఆర్‌కె మూర్తి, ఉపాధ్యక్షుడు గట్ల నర్సింహారావు, సెక్రటరీ చింతకుంట్ల రాంరెడ్డి, ఏపీపీ సిలువేరు వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, యడ్లపల్లి వెంకటేశ్వర్లు ఉన్నారు.

పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలి

పాలకవీడు : ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ అభ్యర్థి పింగళి శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, తీగల నరేష్‌లు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్, కేజీబీవీ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కల్పించి, ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎన్నికల జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి శివకుమార్, ప్రధానోపాధ్యాయులు ఇంజమూరి కాటయ్య, మర్యాద సత్యనారాయణ, రాష్ట్ర, జిల్లా అసోసియేటర్ అధ్యక్షులు దయాకర్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు గోపిరెడ్డి, బాబు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన కల్పిస్తున్న పీఆర్టీయూ నాయకులు

అనారోగ్యంతో పంచాయతీ కార్యదర్శి మృతి

గరిడేపల్లి : మండలంలోని అబ్బిరెడ్డిగూడెం పంచాయతీ కార్యదర్శి, గరిడేపల్లికి చెందిన పెండెం ధనమూర్తి (58) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు, భార్య ఉన్నారు. బుధవారం మండల కేంద్రంలో ధనమూర్తి మృతదేహాన్ని మాజీ ఎంపీపీలు పైడిమర్రి రంగనాథ్, పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్‌లు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధనమూర్తి మృతి బాధాకరమని అన్నారు. కాగా, ధనమూర్తి మృతి పట్ల పలువురు ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రావుల రామలయ్యగౌడ్, బండ నర్సిరెడ్డి, కడియం స్వప్న, వెంకటరెడ్డి, ధర్మయ్య, ముత్యాల, సోమయ్య, చాంద్‌విఁయా, భాస్కర్, సతీష్, గోవిందు, భిక్షం, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ధనమూర్తి మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీలు రంగనాథ్, శ్రీనివాస్

ధరల పెంపుతో సామాన్యులపై భారం

హుజూర్‌నగర్ : ప్రభుత్వాలు రోజు రోజుకు నిత్యావసర ధరలు పెంచుతుండడంతో సామాన్యులపై భారం పడుతోందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్.పాండు అన్నారు. ధరలు తగ్గించాలని కోరుతూ బుధవారం హుజూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ కత్తుల నాగేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధిక ధరలకు వ్యతిరేకంగా ఈనెల 28న సూర్యాపేటలోని కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పల్లె వెంకటరెడ్డి, డి.బ్రహ్మం, హుస్సేన్, ఎస్.శ్రీను, మురళి, వీరమల్లు, వెంకటేశ్వర్లు, లింగమ్మ, లక్ష్మి, సోమయ్య, వెంకట్‌రెడ్డి, భిక్షం, గోవిందు, వెంకటేష్ పాల్గొన్నారు


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలి

నేరేడుచర్ల : బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ డి.ధనుంజయనాయుడు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నేరేడుచర్లలో బీసీ సంక్షేమ సంఘం నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా తునికపాటి మల్లాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామకపత్రం అందజేశారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య, నాయకులు జగన్నాథాచారి, రామాచారి పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ధ్యేయం

హుజూర్‌నగర్ : శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ధ్యేయమని సీఐ చరమందరాజు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుల విధులు, సాంకేతికతను వినియోగించుకోవడం, ఆయుధాల ఉపయోగం, కేసుల దర్యాప్తు, పోలీస్ కమ్యూనికేషన్ వ్యవస్థ, ఫోరెన్సిక్ సైన్స్, రికార్డుల నిర్వహణ, పోలీసుల త్యాగాలు, తదితర విషయాలను విద్యార్థులకు సీఐ వివరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ ముత్తయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

కోదాడరూరల్ : విద్యార్థులు నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పట్టణ సీఐ రాము అన్నారు. పోలీస్ సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కోదాడలోని ఎస్‌ఆర్‌ఎం పాఠశాల విద్యార్థులు బుధవారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించగా వారికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసుల విధులు, ఆయుధాల పనితీరు, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర, మహిళా రక్షణ చట్టాలు, షీ టీమ్, డయల్ 100, ఫిర్యాదు చేసే విధానాన్ని ఆయన విద్యార్థులకు వివరించారు.


హుజూర్‌నగర్ : ఆయుధాల పనితీరును విద్యార్థులకు వివరిస్తున్న సీఐ చరమందరాజు

అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

మునగాల : విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాధ్యత అని మునగాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.రామకృష్ణారెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం మునగాలలో ఎస్‌ఐ బి.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు, యువకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


కోదాడరూరల్ : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ రాము


మునగాలలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

డయేరియా వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు


డయేరియా వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు అందిస్తున్న సిబ్బంది

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెంలో డయేరియాను అదుపులోకి తెచ్చేందుకు ఏర్పాటు చేసిన వైద్యశిబిరం కొనసాగుతోంది. బుధవారం మరో నాలుగురు డయేరియా వ్యాధిగ్రస్తులు వైద్య శిబిరానికి రాగా, వారిలో ఒకరిని హుజూర్‌నగర్‌కు తరలించి, మిగతా ముగ్గురికి వైద్య చికిత్స చేసినట్లు ఇన్‌చార్జ్ వైద్యాధికారి డాక్టర్ సచిన్ తెలిపారు. అదే విధంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులను ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి పరిశీలించారు. వైద్య, పంచాయతీరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి

కోదాడరూరల్ : రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి కోరారు. బుధవారం కోదాడ పీఏసీఎస్ పరిధిలోని కొమరబండలో జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ వంగవీటి రామారావుతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం మద్దతు ధరతో పాటు ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. ధాన్యంలో తేమ 17శాతానికంటే తక్కువగా ఉండేలా ఆరబెట్టి, తాలు, మట్టి లేకుండా తేవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వాజిద్ అలీ, ఏఓ పాలెం రజిని, వైస్ చైర్మన్ నరేష్, సీఈఓ మంద వెంకటేశ్వర్లు, మామిడి రామారావు, డైరెక్టర్లు గుజ్జ బాబు, కమతం వెంకటయ్య, పార్వతి, ప్రభాకర్‌రావు, వెంకటేశ్వర్లు, రైతులు ఉన్నారు.


కొమరబండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాసరెడ్డి, తదితరులు

సీఎంపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు

గరిడేపల్లి : మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులపై బుల్డోజర్ ఎక్కించి చంపుతానని బెదిరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిపై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. బుధవారం వారు గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ చలిగంటి నరేష్‌కు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ హుజూర్‌నగర్ నియోకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిలాగా కాకుండా ముఠా నాయకుడిగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. చిన్న పోస్టు పెడితే బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు నమోదు చేస్తున్నారని వాపోయారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వి నియోజకవర్గ ఇన్‌చార్జి పల్లెపంగ నాగరాజు, బీఆర్‌ఎస్ పార్టీ అధికార ప్రతినిధి రాంసైదులు, మధు, నందిపాటి నరహరి, బుడిగె సతీష్‌గౌడ్ పాల్గొన్నారు.


ఎస్‌ఐ నరేష్‌కు ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మోడల్ స్కూల్ తనిఖీ


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

మునగాల : మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను బుధవారం మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఏ– 1 పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, విద్యార్థులు పూర్తిస్థాయిలో పరీక్షలకు హాజరు కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రిన్సిపాల్ బూర సైదయ్యగౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్యాంగుల బస్‌పాస్ మేళా

మఠంపల్లి : దివ్యాంగుల బస్‌పాస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోదాడ డిపో అధికారి అబ్దుల్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల బస్‌పాస్ మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 20 మందికి దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు జోసెఫ్, ప్రభుదాస్, దివ్యాంగులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలోని సీతారామ్‌నగర్‌లో ఎండీ లతీఫా బేగంకు బుధవారం హుజూర్‌నగర్ జమాతే ఇస్లామి హింద్ సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మజీద్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి చేలు పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు


నర్సింహులగూడెంలో పత్తి చేనును పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

మునగాల : మండల పరిధిలోని రేపాల, నర్సింహులగూడెం గ్రామాల్లో సాగులో అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసిన అంకూర్– 3106 బిజి11 రకం పత్తి చేలను బుధవారం కోయంబత్తూరుకు చెందిన ఐసీఏఆర్, సీఐసీఆర్ విస్తరణ విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్.ఉషారాణి పరిశీలించారు. ఆమె వెంట గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్తలు నరేష్, కిరణ్, సిబ్బంది సంతోష్, శ్రీను, అంకూర్ కంపెనీ ప్రతినిధి శ్రీహరి, రైతులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత


స్టడీ మెటీరియల్ ఇస్తున్న కళాశాల సిబ్బంది

నేరేడుచర్ల : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది బుధవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఎంసెట్, నీట్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, అధ్యాపకులు శ్రీనివాసులు, నరసింహారావు, ప్రశాంతి, జానకిరాంరెడ్డి, అంజయ్య, చారి, శ్రీనివాస్, సునీత, ప్రసాద్, గణేష్ పాల్గొన్నారు.

బూరుగడ్డలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డ గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారిందని రైతు సమన్వయ సమితి గ్రామ మాజీ కోఆర్డినేటర్ మాడుగుల పరుశురాం తెలిపారు. బుధవారం గ్రామంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామంలో డ్రెయినేజీలు సక్రమంగా లేకపోవడం, ఉన్న డ్రెయినేజీల్లో జీపీ సిబ్బంది పూడిక తీయకపోవడంతో చెత్తచెదారం పేరుకు పోయి దుర్వాసన వెదజల్లుతోందని తెలిపారు. దోమలు వృద్ధి చెంది గ్రామంలో విష జ్వరాలు ప్రబలుతున్నాయని పేర్కొన్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గువ్వల వీరయ్య, యరగాని గురుస్వామి, వెంకన్న, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సుదర్శన్‌నాయుడుకు నివాళి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఇటీవల మృతి చెందిన డాక్టర్ సుదర్శన్ నాయుడు దశదిన కర్మ, సంతాప సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడు చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఆయన చేసిన వైద్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో న్యాయవాదులు, వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల్లో పనులు ప్రారంభించాలి

మోతె : 2024– 25 ఆర్థిక సంవత్సరంలో వన మహోత్సవం చేపట్టేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకానికి మట్టి సంచులు నింపే పనులు ప్రారంభించాలని మోతె మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని రావిపహాడ్, అప్పన్నగూడెం గ్రామాల్లో నర్సరీలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రతి నర్సరీలో 10వేలకు కు పైగా మొక్కలు పెంచాలన్నారు. మండల వ్యాప్తంగా 3 లక్షలకు పైగా మొక్కలు పెంచాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రావిపహాడ్ పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ మామిడి లక్ష్మి, కూలీలు పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలు దేశానికి ప్రమాదం

గరిడేపల్లి : జమిలి ఎన్నికలు దేశానికి ప్రమాదమని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్ అన్నారు. జమిలి ఎన్నికలు రద్దు చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను బుధవారం గరిడేపల్లిలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో అమీనా, ప్రమీల, సుజాత, నిమ్మల సైదులు, ఎల్లమ్మ, పెంటమ్మ, రమణ, అరవింద్, కలమ్మ, అజీమా, విజయ్ పాల్గొన్నారు.